# అమ్మాయిల బాత్రూంలో వీడియోల కేసు

- బిహార్‌కు చెందిన ఇద్దరి అరెస్టు




**టి మీడియా, జనవరి 5, మేడ్చల్:**
జిల్లా కండ్లకోయ సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అమ్మాయిల బాత్‌రూంలో వీడియోల ఘటన కేసుకు సంబంధించి పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ కేసులో ఏ-1 నంద కిషోర్, ఏ-2 గోవింద కుమార్‌ను రిమాండ్‌కు తరలించారు. కళాశాల ఛైర్మన్ చామకూరి గోపాల్‌రెడ్డి సహా ఏడుగురుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో గోపాల్ రెడ్డిని ఏ-7గా చేర్చారు.

## ఏడుగురిపై కేసు నమోదు

విద్యార్థినులు స్నానాలు చేస్తుండగా చూసేందుకు ప్రయత్నించామని నిందితులు అంగీకరించినట్లుగా పోలీసులు తెలిపారు. అరెస్టు అయిన ఇద్దరు నిందితులు దురుద్దేశపూర్వకంగా తప్పు చేశామని అంగీకరించినట్లుగా వెల్లడించారు. విద్యార్థులు ఈ విషయంపై వసతి గృహ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే ఆరోపణల మేరకు పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి బిహార్‌కు చెందిన ఏ-1 నందకిషోర్ కుమార్, ఏ-2గా గోవింద్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కాలేజీలోని ఐటీ క్యాంపస్ హాస్టల్‌లోని స్నానాల గదిలో విద్యార్థినుల వీడియోలు చిత్రీకరించారనే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ ఘటనను మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. హాస్టల్ బాత్‌రూంలో వీడియోల ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని సైబరాబాద్ సీపీని ఆదేశించింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.



## అక్రమంగా కలప కోసం ఇళ్లలో సోదాలు

- అధికారులపై గ్రామస్థుల దాడి
- భయంతో పరుగులు తీసిన అటవీ సిబ్బంది


**టి మీడియా, జనవరి 5, ఆదిలాబాద్:**
జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నంలో అక్రమ కలప కోసం అటవీ సిబ్బంది చేపట్టిన సోదాలు ఉద్రిక్తలకు దారి తీసింది. ఇటీవల కలపను అక్రమంగా నిల్వ చేశారనే సమాచారంతో ఇళ్లలో సోదాలు చేస్తున్న అటవీ సిబ్బందిపై స్థానికులు దాడికి పాల్పడ్డారు. దాడిలో అటవీ శాఖ వాహనం ధ్వంసం అయింది. ఇటీవల సిబ్బందికి అందిన సమాచారంతో అటవీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అందులో కొన్ని కలప దుంగలను స్వాధీనం చేసుకున్న సిబ్బంది, ఇంకా అక్రమంగా మిగిలిన కలప ఉందనే ఆలోచనతో సోదా చేయటం స్థానికులకు ఆగ్రహం తెప్పించింది. గ్రామస్థులు కొంతమంది రాళ్లు రువ్వగా, అటవీ సిబ్బంది భయంతో పరుగు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేశవపట్నం చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి

**టీ మీడియా ,డిసెంబర్ 5 ,ఆత్మకూరు:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పి, రైతు భరోసా 15వేల రూపాయలు, రెండు పంటలకు వేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఎన్నికల ప్రణాళికలో ఆరు గ్యారెంటీ లతో పాటు, ఏడవ గ్యారెంటి ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి , లఘుచర్ల రైతులకు బేడీలు వేసి ఏడో గ్యారెంటీకి ఎగనామం పెట్టాడని, రైతుల గోస చెప్పుకోవడానికి సైతం సమయం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని అన్నారు. అశేష ప్రజానీకానికే కాకుండా తెలంగాణ రైతాంగానికి మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగో తేదీ మంత్రివర్గం తీర్మానం రైతు భరోసా 15 వేలకు కాకుండా 12వేల కుదించడం అన్యాయం, మోసమని అదే సమయంలో కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని అన్నారు. రైతులకు మోసం చేసినందుకు అందుకుగాను తక్షణమే రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రైతు భరోసా 15000 అమలు చేయాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ప్రకటించి ఇంకా 15 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రేపు మాపంటూ కాలం గడుపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని,రైతు కూలీలకు, మూడు ఎకరాల లోపు ఉన్న ప్రతి కుటుంబానికి12 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసాని అమలు చేయాలని ఏఐయుకేఎస్ డిమాండ్ చేస్తుంది.

## రాష్ట్ర స్థాయి సేవా పురస్కారం

**టీ మీడియా, జనవరి 5,వనపర్తి బ్యూరో :**



ఆత్మకూర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన తెలుగు రాఘవేంద్ర ఆదివారం రోజున బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాదులో ప్రముఖుల చేతుల మీదుగా పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాన్ని అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, శివ ముదిరాజ్, డా.హేమలత, రాములు, జనార్ధన్, పాండు తదితరులు పాల్గొన్నారు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు అని అతిథులు, నిర్వహకులు తెలియజేశారు. తెలంగాణ రాబిన్ హుడ్, ప్రజా వీరుడు, బహుజన గొంతుక పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారంకు నన్ను ఎంపిక చేసిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలుగు రాఘవేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు రాఘవేంద్రకు పలువురు గ్రామ, మండల నాయకులు, పెద్దలు, స్నేహితులు అభినందనలు తెలియ చేశారు.

## విజయవంతమైన ఉచిత హెూమియో వైద్య శిబిరం

**టీ మీడియా, జనవరి 5,వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ పంచాయతీ దగ్గర తన సొంత గ్రామం అయిన కడుకుంట్ల గ్రామం పై తనకున్న అభిమానంతో శ్రీ సత్యసాయి హెూమియోపతి క్లినిక్ మహబూబ్నగర్ వారు డాక్టర్ బత్తుల సాయి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం నిర్వహించి దాదాపుగా 220 మందికి పైగా ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేసి సైనసైటిస్ మైగ్రేయిను, దగ్గు ,జ్వరం, జలుబు , మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, అధిక రక్తపోటు ,కీళ్ల వ్యాధులు, ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు, మూత్ర సంబంధ వ్యాధులు, మొదలగు అనేక రకాలైన వ్యాధులకు ఉచితంగా వైద్యం చేసి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది గ్రామంపై అభిమానంతో ఉచితంగా వైద్యం చేసి మందులు ఇచ్చినందుకు డాక్టర్ బత్తుల సాయి కృష్ణ గౌడ్ కి గ్రామ ప్రజలు, యువకులు కడుకుంట్ల గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. నాకు వీలు అయినప్పుడల్లా ఈ గ్రామానికి వైద్యం అందించడానికి ఎల్లవేళలా నేను ముందుంటానని డాక్టర్ చెప్పడంతో గ్రామ ప్రజలు అందరూ హర్షాతిరేకాలు వెలిబుచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ నవ్య సాయి శేఖర్ గౌడ్, టీచర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డి 36 కాలువను తనిఖీ చేసిన కొత్త కళ్యాణ్ రావు

**టీ మీడియా ,జనవరి 5,చిన్నంబావి:**



కొల్లాపూర్ నియోజక వర్గ నాయకుడు జననేత రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, సూచన మేరకు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, ఆధ్వర్యంలో డి36 కాలువలో గోడలను తొలగిస్తున్న లష్కర్ లు మరియు రైతులు కలిసి చివరి ఆయకట్టు రైతుల సమస్య పరిష్కారం దిశగా రెండవ తేదిన మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించి పొలాలకు నీరు అందడం లేదు అని చివరి ఆయకట్టు రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం జూరాల నీళ్లు వదలమని ఆదేశించి కాలువలో ఎలాంటి గోడలు కానీ అడ్డంకులు కానీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు తక్షణమే స్పందించి నీళ్లు వదలడం జరిగింది. అదేవిధంగా చివరి ఆయకట్టు పొలాలకు నీళ్లు రావడం లేదని రైతులు కొత్త కళ్యాణ్ రావు, కు తెలియజేశారు. రైతులకు ఇచ్చిన మాట కోసం కాలువ ప్రయాణం చేసి అందులో ఉన్న గోడలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## తపాల శాఖలో ఉన్న స్కీమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపర్డెంట్ వీరభద్ర స్వామి

**టి మీడియా, జనవరి 5, కామేపల్లి :**
తపాల శాఖలో ఉన్న స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపర్డెంట్ వి వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం కొమ్మినేపల్లి గ్రామంలో నిర్వహించిన తపాల శాఖ స్కీముల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన భారత తపాల శాఖ లో 1, 64, 972 శాఖలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థ అయినా తపాల శాఖలో మారుతున్న కాలానికి అనుగుణంగా అద్భుతమైన పథకాల ను ప్రవేశపెట్టి అందరి మన్నలను పొందుతూ సేవలను అందిస్తుందని ఆయన తెలిపారు. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్, రికారింగ్ డిపాజిట్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి అకౌంట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్, స్కీమ్ కిసాన్ వికాస పత్ర, సీనియర్ సిటిజన్ స్కీమ్, టైం డిపాజిట్,గ్రామీణ తపాల జీవితభీమా, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వాహన భీమ లాంటి పలు రకాల స్కీములు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సూపర్డెంట్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పోస్టల్ గోపీనాథ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పోస్ట్ మాస్టర్ పమ్మి వెంకటేశ్వర్లు, ఎస్ ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**టి మీడియా, జనవరి 5, ముదిగొండ :**



ముదిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ అధ్యక్షతన న జరిగిన సమావేశానికి ముఖ్య అతిదిగా మండల ఎం ఎస్ పి మండల అధ్యక్షులుపడిశాల నాగేశ్వరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి సారధ్యంలో 30 ఏళ్లు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి 2024 ఆగస్టు ఒకటి న సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ద్వారా సాధించిన వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందున తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయుట కోసం ఫిబ్రవరి 7న వేల గొంతులు - లక్ష డప్పులు హైదరాబాదులో నిర్వహించబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయట కొరకు మాదిగ పల్లెల నుంచి ప్రతి ఒక్కరూ డప్పు సంకనేసుకుని రావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా లెక్క చేయకుండా వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ప్రభుత్వానికి నిరసనగా వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరుతూ కనీ విని ఎరగని రీతిలో మాదిగల సత్తా మరోసారి చూపించేందుకు హైదరాబాద్ వేదికగా వేల గొంతులు లక్ష డప్పు ల ప్రదర్శన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాలు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో నిర్వహించ పడుతుంది ఈ కార్యక్రమం విజయవంతం కొరకై ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో జరుగు వేల గొంతులు లక్ష ప్పు లు రథయాత్ర సన్నాహ సదస్సు సభ ను విజయవంతం చేయట కొరకు మండలంలో ఉన్న యువకులు నాయకులు కార్యకర్తలు గ్రామాల నుంచి ప్రతి ఒక్కరు డప్పు సంకనేసుకుని సన్నాహసభ కార్యక్రమనికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం ఎస్ పి నాయకులు నూకల నాగేశ్వరరావు మాదిగ. ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు పడిశల నాగేశ్వరరావు మాదిగ. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ. ఎంఎస్పి జిల్లా నాయకులు గూడూరి వీరస్వామి మాదిగ .యద్రాతి నాగరాజు మాదిగ.నూకల వెంకట్ నారాయణ.మాదిగ మనోజ్ మాదిగ.సతీష్ మాదిగ ప్రభుదాసు మాదిగ.బొడ్డు నాగేంద్రబాబు మాదిగ. తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎం.పి రావుల

**టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :**
భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యాలయం హైదరబాద్ నందు మాజీ మంత్రి వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.ఆర్ ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో ప్రధాన ప్రతిపక్షనేత కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక,అవినీతి, నిర్బంధ పాలనను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాడుతూ అదే సమయములో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని ,ఆత్మ స్థైర్యాన్ని కలిగిస్తూ పార్టీని కొత్త పుంతలు తొకిస్తున్న కె.టి.ఆర్ నాయకత్వం స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాబోవు కాలంలో కె.టి.ఆర్ నాయకత్వములో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరింత

## పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా


- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉద్దేశంతో శుక్రవారం జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు భరోసా పై కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు యాదయ్య ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సమద్ ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 26 నుండి అంటే రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మూడు పథకాలను అమలులోకి తేవడం చాలా సంతోష కరమని సాగుచేసిన భూములకే రైతు భరోసా కింద ఎకరాకు 12 వేలు చెల్లింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి రూ 12 వేలు అందించడం 10 ఏళ్లు ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలు అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం వంటి కిలకమైన నిర్ణయాలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయేతర భూములు రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లకు, పరిశ్రమలు రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వందల ఎకరాలను కబ్జా చేసిన నాయకుల భూములకు, రైతు బంధు పేరుతో రూ 22 వేల కోట్లు ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నాయకులు దుర్వినియోగం చేసి నిజమైన రైతులకు అన్యాయం చేసి అసాములైన పెద్ద పెద్ద రైతులకు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా తయారు చేసిందని అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వనా ఎలాంటి షరతులు లేకుండా సాగు చేసి పంట పండించే ప్రతి రైతుకు అందే విధంగా పంట పెట్టుబడి కోసం ఆర్థిక సాయం ప్రకటించి రైతు భరోసా ఇవ్వడం పట్ల చాలా హర్షించదగ్గ విషయమని అలాగే పాలమూ రు ముద్దుబిడ్డ అయినా దివంగత నేత ఎస్ జైపాల్ రెడ్డి పేరు పాలమూరు ప్రాజెక్టుకు పెట్టడవల్ల సంతోషాని తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన ప్రజల దీవెనలు ఎప్పుడు ఉంటాయని దేవుని ఆశీస్సులు, కూడ ఎల్లప్పుడు ఉండేలా ప్రార్థించాలని ప్రజలను కోరారు.



## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన చిన్నారెడ్డి

**టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపూర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమర్ కూతురి వివాహానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు యాదవ్ , పెబ్బేర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య , సహదేవుడు, అనిల్ నాయుడు, కృపాకర్ రెడ్డి ,భాస్కర్ , వెంకటేష్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

**పార్థివ దేహానికి నివాళులు**
వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు చెందిన రవి చెరువుకు చేపల వేటకు వెళ్లి చెరువులో పడి మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న జిల్లెల చిన్నారెడ్డి రవి పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అన్ని మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. నివాళు లర్పించినవారు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాయి వాల్యానాయక్, రవి నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు నివాళు లర్పించారు.

## కోయిల రాములు కుటుంబానికి సీపీఎం సాయం

**టీ మీడియా, జనవరి 5,సింగరేణి:**



సింగరేణి(కారేపల్లి) మండలం మాదారం లో ఇటీవల మృతి చెందిన సిఐటియు సీనియర్ నాయకులు కోయిల రాములు కుటుంబానికి సిపిఎం సహాయం అందజేసింది. మాదారం శాఖ,మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బియ్యం, నగదు ను మృతుని కుమారుడు కోయిల మధుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, సీనియర్ నాయకుల తుమ్మోజు రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు గుర్రం వెంకన్న, పొట్లకాయల రమేష్, బాగా వెంకట అప్పారావు, కావేటి రాములు,గుంపెనపల్లి నరసింహారావు,పాపినేని నాగేశ్వరరావు, కంచం కోటయ్య తదితరులు ఉన్నారు

## తల్లిదండ్రుల కోసం పిల్లల ఎదురుచూపు

- ప్రమాదంలో భార్యాభర్తలు కన్నుమూత
- అనాథలైన ముగ్గురు పిల్లలు

**టీ మీడియా ,జనవరి 5, నెల్లూరు :**



రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం వారిది. ఒక్కో రూపాయి కూడబెట్టుకుని మరీ కూరగాయలను అమ్ముకుంటూ ఆ దంపతులు జీవనం సాగిస్తున్నారు. అలాంటి వారి జీవితాన్ని బస్సు రూపంలో మృత్యువు కబళించింది. ఈ దంపతుల మృతితో వీరి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. నెల్లూరు జిల్లా సంగం మండలంలో గల జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది.

**దంపతుల మృతి**
నెల్లూరు జిల్లా సంగం మండలం అనసూయనగర్ గ్రామానికి చెందిన వెంకట శేషయ్య, వెంకట వరలక్ష్మి ఇరువురూ భార్యాభర్తలు. వీరు రోజూ మాదిరిగానే ఆటోలో కూరగాయలు వేసుకుని అమ్మేందుకు వెళ్తుండగా అటువైపుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఆటోని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భర్త వెంకట శేషయ్య అక్కడికక్కడే మృతి చెందగా భార్య వరలక్ష్మి సైతం తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. నిత్యం గ్రామంలో పండే కూరగాయలను ఆటోలో వేసుకుని గ్రామగ్రామాన తిరిగి అమ్ముతుంటారు. అయితే రోజులానే కూరగాయలను అమ్ముకునేందుకు ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వీరి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరి పిల్లలు శివ, బాలాజీ, ప్రవళిక ఈ ఘటనతో అనాథలయ్యారు. సాయంత్రానికల్లా తిరిగొస్తారనుకున్న అమ్మానాన్నలు ఇలా అనంతలోకాలకు తరలివెళ్లిపోవడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. అమ్మా నాన్నా అంటూ పిల్లలు విలపించిన తీరు అందరినీ కంటతడి పెట్టించాయి.

## ఎమ్మెల్యేని కలిసిన ఫారెస్ట్ రేంజర్ సురేష్



**టి మీడియా, జనవరి 5,మణుగూరు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిలి మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పాల్వంచ ఫారెస్ట్ రేంజర్ సురేష్ .

## విజయవంతం అయిన రక్తదాన శిబిరం

**టీ మీడియా, జనవరి 5,వనపర్తి బ్యూరో :**



జిల్లెల సురేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పీఈటీ మురళీ కృష్ణ 48వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సుదీర్ రెడ్డి. వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లెల సురేందర్ రెడ్డి, పాండు. శ్రీనివాసులు, అనిల్, కీజర్ బాబా, కోచ్ రాము , క్రీడాకారులు విద్యార్థులు నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# రైతులకు మద్దతుగా నేడు నిరసనలు

- కాంగ్రెస్ నేతలను అడ్డుకోండి, నిలదీయండి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టి మీడియా, జనవరి 5, హైదరాబాద్ బ్యూరో :**





రైతు భరోసా ఎందుకు ఇవ్వరో రేవంత్ రెడ్డి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు భరోసాపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతామని తెలిపారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అనే దానిపై క్లారిటీ లేదని అన్నారు. ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోండి, నిలదీయండి అని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్సే వంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు. డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు.

# ఉచిత ఇసుక విధానానికి తూట్లు

- విజయవాడ, హైదరాబాద్‌కు తరలిస్తున్న దళారులు

**టీ మీడియా ,జనవరి 5,అమరావతి :**






ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుంటే దీనికి కొందరు నాయకులు, దళారులు తూట్లు పొడుస్తున్నారు. వివిధ మార్గాల్లో అక్రమాలకు తెర లేపుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలను చేపడుతున్నారు. దొరికిందే అదనుగా విజయవాడ, హైదరాబాద్?కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా పెండ్యాల ఇసుక రేవు వద్ద ఈటీవీ-భారత్? ప్రతినిధులు క్షేత్రస్థాయి పరిశీలన చేసినప్పుడు పలు అక్రమాలు వెలుగుచూశాయి.

**10వేలు వసూలు**

లారీలకు మాత్రం కూలీల ద్వారా ఇసుకను నింపే బాధ్యతను, వారి నుంచి డబ్బులు వసూలు చేసే బాధ్యతను కొందరు గుత్తేదారులకు అప్పగించింది. క్షేత్రస్థాయిలో ఇసుక తవ్వకాలు, రవాణాలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈటీవీ-భారత్? బృందం ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పెండ్యాల 1, 2 ఇసుక రేవుల వద్ద పరిస్థితిని పరిశీలించింది. ఈ పరిశీలనలో పలు అక్రమాలు బయటపడ్డాయి. ఇసుక స్టాక్ యార్డు నుంచి మాత్రమే లారీలకు ఇసుక తరలింపు, రవాణా జరగాలి. ఇందుకు ఒక టన్నుకు 136 రూపాయలు వాహనదారులు చెల్లించాలి. ఈ లెక్కన 20 టన్నుల ఇసుకకు 2720 రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కో లారీకి 10 వేల రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. 20 టన్నులకు బదులు 50 టన్నులు: గరిష్ఠంగా ఒక్కో లారీలో 20 టన్నుల వరకు ఇసుకను నింపడానికి అనుమతులు ఉన్నాయి. కానీ వాస్తవంగా జరుగుతోంది వేరు. ఒక్కో లారీలో 50 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇంత భారీ ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా ఇక్కడ పట్టించుకునే, పర్యవేక్షణ చేసే అధికారులే కరవయ్యారు. ఇక ఇసుక రీచ్ లలో యంత్రాలతో ఇసుకను తీయడానికి అవకాశం లేదు. దీనిని సైతం గుత్తేదారులు ఉల్లంఘిస్తున్నారు. ఏకంగా ప్రొక్లైనర్లు పెట్టి ఇసుకను తోడేస్తున్నారు. అడుగు భాగంలో నీరు ఊరే దాకా ఇసుకను తవ్వేస్తున్నారు. ట్రాక్టర్లు తప్ప లారీలు ఇసుక రీచ్ లోకి అడుగుపెట్టడానికి లేదు. వాస్తవానికి ట్రాక్టర్ల ద్వారా ఉచిత ఇసుకనుతవ్వుకోవడానికి, తరలించడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో మాకు ఉపాధి కలుగుతుంది. మాకు రోజుకు 400 రూపాయల నుంచి 500 రూపాయల వరకు చెల్లిస్తున్నారు. దీనివల్ల మాకు మాకు పని దొరుకుతుంది. మే. ట్రాక్టర్?లకే ఇసుకను లోడ్ చేస్తున్నాం: కూలీలు అయినప్పటికీ లారీలు, టిప్పర్లు యథేచ్ఛగా రేవుల్లోకి వచ్చి ఇసుకను తరలిస్తున్నాయి. ప్రభుత్వం కొంతమేరకు ఇసుక తవ్వకాలకు అనుమతిస్తూ ఈ స్థలంలో జెండాలు కూడా పాతి హద్దులు నిర్ణయించింది. వీటిని కూడా ఉల్లంఘిస్తున్నారు. ఈటీవీ-భారత్? ప్రతినిధులు రీచ్?లోకి అడుగుపెట్టగానే ప్రొక్లైన్లు, లారీ వాహనదారులు ఎక్కడివారక్కడే వాహనాలు వదిలి పరారయ్యారు. ప్రభుత్వం ఎంతో ఆశయంతో ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెడితే సరైన పర్యవేక్షణ లేక అది కాస్త నీరుకారుతుంది. కొందరు ప్రజాప్రతినిధులు సైతం ఇసుక తవ్వకాలు, రవాణా వ్యవహారంలో హస్తమున్నట్లు ఆరోపణలున్నాయి. వీరి అనుచరులే ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.

## రోడ్డు భద్రత మాసోత్సవాల లో 5కే రన్

- ప్రమాద రహిత కమిషనరేట్‌కు సహకరించాలి
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**టీ మీడియా,జనవరి 5,గోదావరిఖని :**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆదివారం 5కే రన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సిపి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు,సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కే రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి తెలిపారు. 5కే రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి,మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్,సుందర్రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్,సత్యనారాయణ,లు కమీషనర్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు,ఎస్ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పోరాటం స్ఫూర్తి దాయకం

- మహిళ సాధికారతతో సమాజ అభివృద్ధి

**టీ మీడియా,జనవరి5,సింగరేణి:**



మహిళల వెట్టి విముక్తికి, బాలిక విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఆదివారం కారేపల్లి కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఐద్వా, చాకలి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా జరిగిన సెమినార్ లో మెరుగు రమణ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన, సాధికారకతో సమాజాభివృద్ధి సాధ్యమని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా శక్తిని హేళన చేస్తు మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెస్తుందని విమర్శించారు . పోరాటాలతోనే మహిళల హక్కులు రక్షించుకోగలుగుతామని అన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అధ్యాపకులు రమా, శ్రీలత, స్వాతి తదితరులు పాల్గొన్నారు .

## చింతల వజ్రమ్మకు ఆటో యూనియన్ సహాయం

**టీ మీడియా,జనవరి05,సింగరేణి:**



కారేపల్లి గ్రామ పంచాయితీ లో గల అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన చింతల వజ్రమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమె భర్త చింతల శ్రీను ఎన్నో సంవత్సరాలుగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు (కారేపల్లి - ఖమ్మం)తోటి స్నేహితుడు పరిస్థితి తెలుసుకొనీ ,శ్రీను ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్యం గురుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆటో యూనియన్ సమక్షంలో 25 కేజీల బియ్యం, 6100 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్,షఫీ, మోహన్,నాగేశ్వరరావు,సైదులు,రాము, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన కోస్ట్ గార్డ్ హెలికాప్టర్

ముగ్గురు సిబ్బంది మృతి

**టి మీడియా, జనవరి 5,పోర్‌బందర్:**

ఈ విషయాన్ని ఐసీజీ అధికారులు ప్రకటించారు. ఈ హెలికాప్టర్ ప్రయాణం మొదలుపెట్టాక సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. ఆ తర్వాత కొద్దిసేపటికే అది కూలిపోయింది. దీనిపై కోస్టుగార్డుఇప్పటికేదర్యాప్తుచేపట్టింది. ఇప్పటికేఏఎల్‌హెచ్ (అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్) హెలికాప్టర్లలో కీలకమైన రక్షణ చర్యలకు హిందూస్థాన్ ఏరోనాటికల్ సంస్థ ఇప్పటికే చర్యలు చేపట్టింది. గతేడాది కూడా ఈ శ్రేణికి చెందిన హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. డిజైన్ సమస్యలు ఉండటం వల్ల చాలా చోట్ల వీటిని వాడటం లేదు. గతేడాది మార్చి 8న నౌకాదళానికి చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురిని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్?తో రక్షించారు. ఈ ఘటన తర్వాత ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపివేశారు. కొన్నాళ్లకు సైన్యం వీటి సేవలను పునరుద్ధరించింది. అనంతరం కొన్నాళ్లకే మరో హెలికాప్టర్ కూలిపోయింది. అప్పుడు నాడు సాంకేతిక లోపం తలెత్తడం వల్ల జమ్ముకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఆ ఘటనలో తెలంగాణకు చెందిన టెక్నికల్ నిపుణుడు పబ్బల్ల అనిల్(29) మృతి చెందారు.

# చదువు వల్లనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :**



రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఐఐటి టాలెంట్ టెస్ట్ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి డిసెంబర్ 22న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఐఐటి టెస్టులో ప్రతిభ కనబరిచిన 22 మంది విద్యార్థులకు అదివారం ఎంఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్లో శంకర్ గౌడ్, రాములు అధ్యక్షతన అవార్డుల ప్రాధానానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నీళ్లు, నిధులు, నియామకాలు అంశాల మీద ఏర్పడడం జరిగింది. కానీ గత ప్రభుత్వం ఈ మూడింటిని విస్మరించి పరిపాలన చేసిందని అన్నారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ఎక్కువ ఫోకస్ పెట్టారని దానికి ఉదాహరణనే ప్రభుత్వ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు కాస్మోటిక్ , మెస్ చార్జీలను పెంచి విద్యార్థులకు అండగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి విద్యా కమిషనర్ గా నియమించి విద్యలో అనేక కొత్త అంశాలను చేరుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో ఆకునూరి మురళి విద్యాభివృద్ధి అంశంపై హైదరాబాదులో ఓ మీటింగ్ ఏర్పాటు చేశారు ప్రసంగించే సమయంలో దేశంలో విద్య అభివృద్ధి చెందాలంటే దేశ జిడిపిలో 12,% విద్యపై ఖర్చుపెడితే ఉన్నతమైన విద్యను ప్రతి ఒక్కరికి అందించవచ్చని కావున రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో ఆ దిశగా అడుగులు వేసే విధంగా సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్య నిర్వహించిన ఒక సర్వేలో 69 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటే ప్రవేట్ పాఠశాలలో 34 లక్షల మంది విద్యార్థులు 13 వేల పాఠశాలలో చదువుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులు 30 వేల పాఠశాలలను చదువుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఎల్కేజీ, యూకేజీ విద్యను కూడా ఇంగ్లీష్ మీడియం లో ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా అడుగులు వేస్తుందని అన్నారు. విద్యార్థులు ఫోన్ తక్కువ వాడుకొని పుస్తకాలను ఎక్కువగా చదువుకోవాలని సూచించారు. చదువు మంచిగా చదువు కోవడం వల్లనే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని కాబట్టి చదువును ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. గణిత ఉపాధ్యాయుడు రాములు కొన్ని సంవత్సరాల నుంచి విద్యకు సంబంధించిన మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగమే రామున్ ఐఐటి టాలెంట్ టెస్ట్ నిర్వహించిన అందుకు అతనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి గౌతమ్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. రెండో బహుమతి శ్రీ చందన కూడా శాలువాతో సన్మానించడం జరిగింది. విద్యవేత్తలు వనపర్తి నియోజకవర్గంలో ఒక ఐఐటి ప్రభుత్వ కోచింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని కోరారు. దానికి స్పందించిన చిన్నారెడ్డి త్వరలో చిట్యాల రెసిడెన్షియల్ స్కూల్లో ప్రభుత్వ ఐఐటి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,డిసిఇబి జిల్లా సెక్రటరీ సూర చంద్ర శేఖర్,మండల విద్యాశాఖాధికారులు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, కె.గణేష్ కుమార్, స్పెక్ట్ర ఐఐటి కృష్ణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సురభి శ్రీనివాస్ రావు, మహిపాల్ రెడ్డి, హరిప్రసాద్, ఆర్.శ్రీనివాస్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు షఫీ,రాజేంద్రచారి,చిత్ర,మద్దిలేటి, ప్రవీణ్, భాస్కర్ వివిధ విద్యాసంస్థల అధినేతలు,విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట కృష్ణారెడ్డి, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మర్, యూత్ కాంగ్రెస్ నాయకులు లాయర్ బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకిరాములు, కౌన్సిలర్ పరశు రాములు, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్ , వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చరణ్, ఏఐసిసి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున,సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్ , శరత్ ,వెంకటేష్, అబ్దుల్లా, శరత్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కర్పూరం ఏ చెట్టు నుంచి వస్తుందో తెలుసా.?

- పూజా ద్రవ్యాల్లో ఎంతో ప్రాధాన్యం

**టీ మీడియా ,జనవరి 5, కల్చరల్:**

దేవుడి పూజల్లో పసుపు, కుంకుమ, కొబ్బరికాయకు ఎంత ప్రాధాన్యం ఉందో.. దాదాపు అంతే స్థాయిలో కర్పూరం కూడా ప్రధానమైన ద్రవ్యమే. ఆలయాల్లోనూ వేద పండితులు మూలవిరాట్టుకు కర్పూర హారతి ఇచ్చి భక్తులకు అందిస్తారు. పంచహారతుల్లో దూతి వత్తుల కొనలకు కర్పూరం బిళ్లలు నలిపి అంటిస్తే వెంటనే అంటుకుంటాయి. కేవలం పూజల్లోనే కాదు.. ఆరోగ్య పరంగానూ కర్పూరం ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. జలుబు, శ్వాసకోశ సమస్యల నుంచి సత్వర ఉపశమనం కల్పించడంలో కర్పూరం ఎంతో చక్కగా పనిచేస్తుంది. అంతటి విశేషమైన కర్పూరం ఎలా తయారవుతుందో 99శాతం మందికి తెలియదు. అది ప్రకృతి ప్రసాదితమా లేక రసాయనాల సమ్మేళనమా అనేది చాలా మంది ఆలోచించి ఉండరు.

**తయారీ ఇలా..**

మార్కెట్‌లో రెండు రకాల కర్పూరం అందుబాటులో ఉంది. సహజ సిద్ధంగా తయారు చేసిన కర్పూరంతో పాటు ఫ్యాక్టరీలో కృత్రిమంగా తయారు చేసిన కర్పూరం మరొకటి. సహజ కర్పూరం మొక్క నుంచి తయారవుతుంది. కర్పూరం చెట్టు శాస్త్రీయ నామం సిన్నమోమం కర్పూరం గా పిలుస్తారు. కర్పూరం చెట్టు 50 నుంచి 60 అడుగుల దాకా పెరుగుతుంది. ఈ చెట్టు ఆకులు గుండ్రంగా, 4 అంగుళాల వెడల్పు ఉంటాయి. ఈ చెట్టు బెరడు నుంచే కర్పూరం తయారవుతుంది. బెరడును ఎండబెట్టడంతో పాటు సహజసిద్ధంగా బూడిద రంగులోకి మారినపుడు కర్పూరం తయారు చేస్తారు. ప్రాసెసింగ్ చేసి పొడిగా మార్చి కావల్సిన రూపాల్లో అచ్చులు పోస్తారు.

**చెట్లు ఎక్కడి నుంచి వచ్చాయంటే!**

కర్పూరం చెట్లు మొట్టమొదటగా తూర్పు ఆసియా లో, ప్రత్యేకంగా చైనాలో కనుగొన్నట్లు తెలుస్తోంది. కానీ, కొంతమంది వృక్షశాస్త్రజ్ఞులు దీనిని జపాన్ దేశానికి చెందినదిగా పేర్కొంటున్నారు. కర్పూరం చెట్ల నుంచి తయారు చేసిన ఐస్ క్రీం టాంగ్ రాజవంశం కాలంలో ప్రాచుర్యం పొందింది. చైనీయులు దీనిని ఔషధాల తయారీలోనూ కర్పూరం ఉపయోగించగా క్రమంగా అది ప్రపంచమంతటా వ్యాపించింది.

**మన దేశంలోకి ఎప్పుడు వచ్చిందంటే?**

కోల్‌కతాలోని స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ ఆర్?.ఎన్.చోప్రా, బి.ముఖర్జీ 1882-83 సమయంలో లక్నోలోని ఉద్యానవనంలో కర్పూరం చెట్లను విజయవంతంగా పెంచారని 1932లో ఓ పత్రికలో ప్రచురితమైంది. ప్రారంభంలో వారి ప్రయత్నాలు విఫలమైనా తిరిగి కొన్నేళ్లలోనే సత్ఫలితాలిచ్చినట్లు సమాచారం.

**నల్ల బంగారం అని ఎందుకు అంటారు?**

ఎర్ర చందనమే కాదు ప్రపంచంలోని అత్యంత విలువైన చెట్లలో కర్పూరం కూడా చోటు దక్కించుకుంది. కర్పూరం చెట్టులో అరుదైన రసాయనాలున్నాయి. అందుకే దీనిని నల్ల బంగారం అని కూడా అంటారు. పూజలో ఉపయోగించే కర్పూరం మాత్రమే కాకుండా ఎసెన్షియల్ ఆయిల్స్‌తో పాటు వివిధ రకాల మందులు, పెర్ఫ్యూమ్‌లు, సబ్బులు కూడా తయారు చేస్తారు. కర్పూరం చెట్టులో కీమోటైప్స్ అనే రసాయనాలు కూడా ఉన్నాయని వృక్ష శాస్త్ర పరిశోధకులు నిర్ధారించారు. కర్పూరం, లినాలూల్, సినోల్, నెరోలిడోల్, సఫ్రోల్?తో పాటు బోర్నియోల్ అనే ఆరు రకాల రసాయనాలు ఉన్నందునే దీనిని నల్ల బంగారం అంటారు.


**వెంటనే ఎందుకు మండుతుంది?**

కర్పూరం అస్థిర పదార్థం కావడంతో వేడిచేసినప్పుడు ఆవిరిగా మారుతుంది. గాలిలో వేగంగా వ్యాపించడంతో పాటు ఆక్సిజన్?తో కలిసిన వెంటనే మండుతుంది. కర్పూరంలో కార్బన్, హైడ్రోజన్ అధిక మొత్తంలో ఉన్నందున దహన ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉండడం వల్లే కొంచెం వేడి తగలగానే మండుతుంది.

# ఖమ్మం జిల్లా ఐఎన్‌టియుసి ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా, జనవరి 5, ఖమ్మం :**





ఖమ్మం స్థానిక మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా ఐఎన్‌టియుసిఅధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి 26 సంఘాల,సంఘటిత,అసంఘటిత, రంగ జిల్లా భాద్యులు ఐఎన్‌టియుసి మండల ప్రెసిడెంట్లు హాజరైనారు, ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీలు నాగన్న గౌడ్, ఎస్.ఎ. జలీల్, ఖమ్మం నగర కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ల నిరోషా అంజి రెడ్డి, ఎంఎస్ఎన్ రెడ్డి, మందడపు శ్రీనివాస్ ఐఎన్‌టియుసి జిల్లా మహిళా అధ్యక్షులు పద్మ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ విచ్చేసినారు. తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ... ఐఎన్‌టియుసి కార్యకర్తలకు ఎల్లవెళల సహాయ సహకారాలు అందిస్తాన్నారు. రాష్ట్ర నాయకులు నాగన్న గౌడ్ మాట్లాడుతూ ఐఎన్‌టియుసి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అందరి కలిసి కట్టుగా వుండి ఐఎన్‌టియుసీ బలోపేతం చేయాలని డా॥ సంజీవరెడ్డి నాయకత్వం బలపర్చాలని కోరారు.

**ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) భారతదేశంలోని ఒక జాతీయ ట్రేడ్ యూనియన్ కేంద్రం. 3 మే 1947న స్థాపించబడింది మరియు ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్‌తో అనుబంధంగా ఉంది. ఐఎన్‌టియుసి 30 మిలియన్లకు పైగా సభ్యత్వాన్ని క్లెయిమ్ చేస్తుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కేవలం 3 నెలల ముందు మే3, 1947న ఐఎన్‌టియుసి స్థాపించబడింది. ఐఎన్‌టియుసి వ్యవస్థాపక సదస్సును అప్పటి భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ఆచార్య జెబి కృపలానీ ప్రారంభించారు. ప్రారంభ సమావేశానికి హాజరైన ప్రముఖ నాయకులలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, శంకర్‌రావ్ డియో, జగ్జీవన్ రామ్, బిజి ఖేర్, ఒపి మెహతాబ్, అరుణా అసఫ్ అలీ, రామ్ మనోహర్ లోహియా, అశోక మెహతా , రామచంద్ర సఖారామ్ రుయికర్ , మణిబెన్ పటేల్ మరియు ఇతర ప్రముఖ ట్రేడ్ యూనియన్‌లు ఉన్నారన్నారు.**

**ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్లోనే**

ఆయన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు పరిచయం అక్కరలేని కాంగ్రెస్ వాది. ఎంతోమంది పార్టీలో పదవులు అనుభవించి చివరకు పార్టీని వీడి వెళ్లినప్పటికీ, ఆయన మాత్రం ఎన్నడు పార్టీని వీడింది లేదు. పుట్టినప్పటి నుండి కడవరకు కాంగ్రెస్ వాదిగానే ఉండాలనేది ఆయన లక్ష్యం. పదవుల కోసం ఏనాడు పాకులాడకుండా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసిన ఘనత ఆయన సొంతం. ఖమ్మం నగరానికి చెందిన కొత్తా సీతారాములు ఐదు దశాబ్దాలకు కాంగ్రెస్తోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. 1978 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తున్నాడు. నాటినుండి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేశాడు. 1981లో కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం నగరంలో మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికయ్యాడు. 1989లో కన్జ్యూమర్ ఫోరం స్టేట్ డైరెక్టర్గా పని చేశాడు. 12 సంవత్సరాల పాటు జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్చార్జిగా, ఐఎన్టీఏ రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందించాడు. నాడు తనకు పదవి రావడం కన్నా పార్టీ ఖమ్మంలో బలంగా ఉండాలని నిర్ణయించుకొని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడు.

తనతో పాటు ఖమ్మం కాంగ్రెస్ లో పనిచేసిన ఎంతో మంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఏనాడుస్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఏనాడు పార్టీని విడాలని ఆలోచన కూడా చేయలేదు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఈనాడు పార్టీని విడాలని ఆలోచన కూడా చేయలేదు. ఇలాంటి నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తకు ఇప్పటికైనా నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు. సీఎం రేవంత్‌కు హృదయ పూర్వక నమస్కారం, మీరు ఒక పది పదిహేను ఏళ్ళు సీఎంగా ఉండాలని కోరుకునే వాళ్లలో మేము ముందు ఉంటాము. మేము ఎప్పుడు మీ మంచే కోరుకుంటాము. కనుక మీరు పీసీసీ హోదాలో తెలంగాణ మొత్తం ఈ పది ఏళ్ళు కష్టపడ్డ కాంగ్రెస్ నాయకుల లిస్ట్, కార్యకర్తల లిస్ట్, సోషల్ మీడియా పరంగా అన్ని వింగ్‌లలో పని చేసిన పార్టీ వ్యక్తుల లిస్ట్ మీ దగ్గరకు తెప్పించుకొని వారి యొక్క స్థాయి బట్టి వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వండి. ఈ పదేళ్ళు కష్ట పడ్డ కార్యకర్తలు నష్టపోతారు. పదేళ్ళు కష్టపడి అనేక కేసులు ఎదుర్కొని లోకల్ బీఆర్ఎస్, బీజెపీ నాయకులను తట్టుకొని నిలబడిన నాయకులు, కార్యకర్తలు పదవులు ఆశించడంలో తప్పేమిలేదు. కనుక ఇప్పటికైన ఈ పదేళ్ళు కష్టపడిన వాళ్ళను గుర్తించి వాళ్ళకు తగిన గౌరవము ఇవ్వాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు.

ఐఎన్‌టియుసీ పని చేసిన నాయకులకు, జిల్లాలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని హాజరైన 26 సంఘాల ముఖ్య నాయకులు, కష్టపడ్డ నాయకులకు పదవులు ఇవ్వాలని బలంగా వినిపిస్తున్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఐఎన్‌టియుసి నాయకులు బలోపేతం చేయడానికి ముందుండి నాయకత్వం వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహణ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి పాషా, నగర ఐఎన్‌టియుసి అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు , ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, నగర ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎండి ఫజల్, ఐఎన్‌టియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ (మీడియా ఇంఛార్జ్) వీసరి అంజయ్య, ఐఎన్‌టియుసి జిల్లా జాయింట్ సెక్రటరి పోతగాని రమణకుమార్, కొంగర సంగయ్య, కేంబసార్థి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.